www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -354 సోమవారం17 మార్చి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# కెసిఆర్ పాపాల చిట్టావిప్పుతా...!

## స్టేషన్‌ఘన్‌పూర్‌సభలో మండిపడ్డ ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి

- నాపై పిల్ల కాకులనుఉసిగొల్పుడు కాదు.. దమ్మింటేనువ్వు రా..
- లక్ష కోట్లుదోచుకున్నోడు జాతిపితఎట్లయితడు?
- బిఆర్ఎస్ వల్లే రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం
- హరీశ్‌రావుకు ఆవగింజంతతెలివి లేదు
- రూ.800 కోట్లవిలువైన అభివృద్ధి పనులకువర్చువల్‌గా శ్రీకారం
- ఎంఎల్ఎకడియం శ్రీహరి నిజాయితీ గలనాయకుడని ప్రశంసల జల్లు



**జనగామ మార్చి 16,ప్రజావినికిడి,:**
లోక్‌సభ ఎ న్నికలకు ముందు హామీ ఇచ్చినట్టుగానే వరంగల్ జిల్లాకు ఎయిర్‌పోర్ట్ తీసుకొచ్చామని సిఎం రేవం త్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు రింగ్ రోడ్డుతో పాటు కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కూడా రప్పించుకోగలిగామని తెలిపారు. జయశంకర్ సార్ స్వగ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా చేసిన ఘన త తమ ప్రభుత్వానిదేనని అన్నారు. "ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కెసిఆర్ నాపైకి పిల్లకాకులను ఉసిగొల్పుతున్నారు.. దమ్ముంటే నువ్వేరా.." అంటూ రే వంత్‌రెడ్డి సవాల్ విసిరారు.

# నేడు తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ, బిసి బిల్లులు



**హైదరాబాద్‌మార్చి 16,ప్రజావినికిడి,:**
: రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా సోమవారం ఎస్సీ వర్గీకరణ, బీసీలకు విద్యాసంస్థల్లో , స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేసే బిల్లులను ప్రవేశపెట్టనున్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెడతారు. అలాగే బీసీల బిల్లును బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెడతారు. అలాగే దేవాదాయ శాఖకు చెందిన బిల్లును మంత్రి కొండా సురేఖ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు బిల్లును సభ్యుల ఆమోదం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో ప్రవేశపెడతారు. కాగా సోమవారం శాసన మండలిలో ఎలాంటి బిల్లులను ప్రవేశపెట్టడంలేదు. కేవలం ప్రశ్నోత్తరాలు మాత్రమే మండలిలో జరుగుతాయి. శాసన సభల్లో బిల్లులను ఆమోదించిన అనంతరం మండలిలో ప్రవేశపెట్టనున్నారు.

# సునీతావిలియమ్స్ వచ్చేస్తోంది

- 9 నెలల తర్వాత సునీతా విలియమ్స్ ముఖంలో ఆనందం...
- ఐఎస్ఎస్ లో చిక్కుకుపోయిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్
- భూమికి తిరిగి వచ్చేందుకు 9 నెలలుగా నిరీక్షణ
- ఎట్టకేలకు ఐఎస్ఎస్ ను చేరుకున్న డ్రాగన్ వ్యోమనౌక



**మార్చి 16,ప్రజావినికిడి,:**
మనం కాసేపు ఏదైనా పని చేస్తేనే బోర్ ఫీలవుతుంటాం. ఒంటరిగా ఉంటే ఆ విసుగు మరింత ఎక్కువగా ఉంటుంది. పాపం... అమెరికా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ ఏకంగా 9 నెలల పాటు మూడో మనిషి లేకుండా గడపడం ఎంత దుర్భరమో చెప్పలేం. ఓ అంతరిక్ష మిషన్ కోసం రోదసిలోని ఐఎస్ఎస్ కు వెళ్లిన సునీతా, విల్మోర్... వారిని తిరిగి తీసుకువచ్చే వ్యోమనౌకలో సాంకేతిక లోపం తలెత్తడంతో అక్కడే చిక్కుకుపోయారు. ఇన్నాళ్లకు, వారి నిరీక్షణ ఫలించి డ్రాగన్ వ్యోమనౌక ఐఎస్ఎస్ ను చేరుకుంది. ఆ వ్యోమనౌక ద్వారా ఐఎస్ఎస్ కు చేరుకున్న క్రూ-10 వ్యోమగాములను చూశాక సునీతా విలియమ్స్ ఆనందం వర్ణనాతీతం. ఆమె ముఖం నవ్వులతో వెలిగిపోయింది. సునీతా వారిని ఆప్యాయంగా హత్తుకుని ఐఎస్ఎస్ కు స్వాగతం పలికారు. కెమెరాతో ఫొటోలు తీసుకుంటూ, డ్యాన్స్ చేస్తూ ఉత్సాహంగా కనిపించారు. దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.



# నేడు ఏపీ కేబినెట్ సమావేశం


**మధ్యాహ్నం 3 గంటలకు ఏపీ కేబినెట్ భేటీ -పలు కీలక నిర్ణయాలకు ఆమోదం**

**అమరావతి మార్చి 16,ప్రజావినికిడి,:**ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నేడు ఏపీ కేబినెట్ సమావేశం కానుంది. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో రాష్ట్ర కేబినెట్ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలపనున్నారు. అమరావతి నిర్మాణం కోసం సీఆర్డీఏ ఆమోదించిన రూ.37,072 కోట్ల టెండర్ల పనులు చేపట్టేందుకు కేబినెట్ ఆమోదం తెలపనుంది. అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ చేపట్టిన రూ.15,081 కోట్ల పనులకు ఆమోదం తెలపనుంది. అమరావతిలో పలు సంస్థలకు భూ కేటాయింపులకు కూడా రాష్ట్ర కేబినెట్ ఆమోదం లభించనుంది. 10 సంస్థల ద్వారా వచ్చే రూ.1,21,659 కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలపనుంది. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, ముందుగా 26 జిల్లా కేంద్రాల్లో ఏర్పాటుకు ఆమోదం తెలపనుంది.

# అబద్ధాలకు రేవంత్ బ్రాండ్ అంబాసిడర్



- కెసిఆర్ జాతిపిత అయితే.. రేవంత్ బూతు పిత ఆయన దాకా వస్తే గానీ నొప్పి తెలియలేదా? ప్రధాని
- మోడీని ప్రసన్నం చేసుకునేందుకే అసెంబ్లీలో రేవంత్ ప్రసంగం సంపూర్ణ రుణమాఫీ జరిగినట్టు
- నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా మళ్లీ కెసిఆర్‌ను సిఎంను చేసేదాకా కెటిఆర్, నేను పోటీపడి పనిచేస్తాం
- కృష్ణాజలాలు, పాలమూరు అభివృద్ధిపై పచ్చి అబద్ధాలు చెప్పారు : బిఆర్ఎస్ అగ్రనేత హరీశ్‌రావు




# నైట్‌క్లబ్‌లో ప్రమాదం.. 59 మంది సజీవ దహనం

- యూరప్ దేశం నార్త్ మెసిడోనియాలో ఘటన
- మ్యూజిక్ కన్సర్ట్ జరుగుతుండగా బాణసంచా కాల్చడంలో పైకప్పుకు మంటలు
- మెసిడోనియాకు ఇది విచారకరమై రోజన్న ప్రధాని హ్రిస్టిజన్ మికోస్కీ

# శాంతిని కోరుకుంటుంటే...

## పాక్ నుంచి శత్రుత్వం, ద్రోహం ఎదురయ్యాయి

- శాంతి ప్రయత్నాలను పాక్ విఫలం చేసిందన్న మోదీ
- 2002 గుజరాత్ అల్లర్లపై వివరణ
- తాము ఓటు బ్యాంకు రాజకీయాలు చేయబోమని స్పష్టీకరణ
- లెక్స్ ఫ్రీడ్‌మన్' షోలో ప్రధాని నరేంద్ర మోదీ



**మార్చి 16,ప్రజావినికిడి,:**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికన్ ఏఐ రీసెర్చర్, ప్రముఖ పాడ్ కాస్టర్ లెక్స్ ఫ్రిడ్‌మాన్ నిర్వహించిన ఓ పాడ్ కాస్ట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ పాకిస్థాన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. భారతదేశం శాంతిని నెలకొల్పడానికి ప్రయత్నం చేస్తుంటే, అందుకు బదులుగా పాక్ నుంచి శత్రుత్వం, ద్రోహం ఎదురయ్యాయని అన్నారు.2014లో తన ప్రమాణ స్వీకారానికి పాకిస్థాన్ ప్రధాని నవాజ్ షరీఫ్‌ను ఆహ్వానించానని, తద్వారా ఇరు దేశాల మధ్య సంబంధాలకు ఒక కొత్త ప్రారంభం ఉంటుందని ఆశించానని మోదీ గుర్తు చేసుకున్నారు. జ్ఞానం కలిగి వారు శాంతి మార్గాన్ని ఎంచుకుంటారని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్ ప్రజలు కూడా శాంతిని కోరుకుంటున్నారని, వారు నిరంతర పోరాటాలు, అశాంతి, భయంకరమైన ఉగ్రవాదంతో విసిగిపోయారని మోదీ అన్నారు.
తన మొదటి పదవీకాలంలో పాకిస్థాన్‌తో సంబంధాలను మెరుగుపరిచేందుకు తాను చేసిన ప్రయత్నాలకు ఆశించిన ఫలితాలు రాలేదని ఆయన చెప్పారు. దశాబ్దాలలో ఎన్నడూ లేని విధంగా ఇది ఒక దౌత్యపరమైన ప్రయత్నమని ఆయన అన్నారు. తన విదేశాంగ విధానాన్ని ప్రశ్నించిన వారే, తాను సార్క్ దేశాధినేతలందరినీ ఆహ్వానించానని మిగతాది 2లో...

# నేటి నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు

## పదో తరగతి విద్యార్థులకు 'ఆల్ ది బెస్ట్' చెప్పిన ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్



**అమరావతి మార్చి 16,ప్రజావినికిడి,:**
ఏపీలో నేటి నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ 1 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. ఈ క్రమంలో, రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. టెన్త్ క్లాస్ విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని కోరుకుంటున్నానని ఆల్ ది బెస్ట్ చెప్పారు. విద్యార్థులు నియమనిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని లోకేశ్ సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షలు పూర్తి చేయాలని అన్నారు.

# శాంతిని కోరుకుంటుంటే...
# పాక్ నుంచి శత్రుత్వం, ద్రోహం ఎదురయ్యాయి

(మొదటి పేజీ తరువాయి)
తెలుసుకుని ఆశ్చర్యపోయారని, అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ తన జ్ఞాపకాలలో ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని చక్కగా వివరించారని మోదీ తెలిపారు. ఇది భారతదేశ విదేశాంగ విధానం ఎంత స్పష్టంగా, నమ్మకంగా ఉందో చెప్పడానికి నిదర్శనమని, భారతదేశం శాంతికి, సామరస్యానికి కట్టుబడి ఉందని ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని పంపామని, అయితే ఆశించిన ఫలితం రాలేదని ఆయన అన్నారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వాన్ని ప్రధాని మోదీ ప్రశంసించారు. అల్లర్ల తర్వాత తన ప్రతిష్టను దిగజార్చేందుకు ప్రజలు ప్రయత్నించారని, కానీ చివరికి న్యాయం గెలిచిందని, కోర్టులు తనకు క్లీన్ చిట్ ఇచ్చాయని ఆయన పేర్కొన్నారు.న్యూఢిల్లీ: విమర్శలు అనేవి ప్రజాస్వామ్యానికి ఆత్మలాంటివని ప్రధాని నరేంద్ర మోడీ అభిప్రాయపడ్డారు. అందుకే తాను వాటిని ఎప్పటికీ స్వాగతిస్తానని, అయితే విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలని తెలిపారు. అమెరికాకు చెంది న కృత్రిమ మేధ పరిశోధకుడు లెక్స్ ఫ్రిడ్‌మ్యాన్ పాడ్‌కాస్ట్‌లో మోడీ అనేక అంశాలను స్పృశించారు. తన శక్తి ఈ దేశంలోని 140 కోట్ల మం ది భారతీయులలో దాగి ఉందని, తాను ప్రపంచాధినేతలతో కరచాలనం చేసినప్పుడు 140 కోట్ల మంది భారతీయులు చేస్తున్నట్టుగానే భా విస్తానని తెలిపారు. తన బాల్యం మొత్తం పేదరికంలోనే గడిచిందని, నాటి రోజులను గుర్తు చేసుకున్నారు. పాఠశాలకు వెళ్లినప్పుడు బూట్ల ను తళతళా మెరిపించేందుకు స్కూళ్లో వాడిపడేసిన సుద్ద ముక్కలను సేకరించి వాడుకునేవాడినని పేర్కొన్నారు. అమెరికా ప్రెసిడెంట్ డోనా ల్డ్ ట్రంప్‌తో తనకు పరస్పర విశ్వాసం ఉందని ప్రధాని మోదీ అన్నారు. తాము ఉభయులూ తమ జాతీయ ప్రయోజనాలను అన్నిటికంటే ఎక్కువగా భావిస్తున్నందువల్లనే ఇద్దరమూ బాగా కనెక్ట్ అవుతున్నామని మోదీ తెలిపారు. డోనాల్డ్ ట్రంప్ రెండో టర్మ్‌లో చాలా సాహసో పేతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని మోదీ ప్రశంసించారు. ట్రంప్‌ను ధైర్యవంతుడిగా, సొంతంగా నిర్ణయాలు తీసుకునే వ్యక్తి గా, అమెరికా పట్ల అచంచలమైన అంకితభా వం ఉన్నవ్యక్తిగా కొనియాడారు. 2024 అమెరికా ప్రెసిడెంట్ ఎన్నికల ప్రచారం సందర్భంగా ట్రంప్ పై ఓ దుండగుడు కాల్పులు జరిపి నప్పుడు కూడా ఇదే స్ఫూర్తి కన్పించిందని ఆయన అన్నారు. ట్రంప్‌కు స్పష్టమైన విజన్, రోడ్ మ్యాప్ ఉందని, ప్రతి ఒక్కటీ ఆయన కోరుకున్న లక్ష్యాల వైపు నడుపుతుందన్న విశ్వాసాన్ని మోదీ వ్యక్తం చేశారు. ట్రంప్ బలమైన, సమర్థులైన గ్రూప్ ను ఏర్పాటు చేసుకున్నారని వారంతా ట్రంప్ దార్శికతను అమలు చేసే సామర్థ్యం కలిగిన వారని తాను భావిస్తున్నానని ఆయన తెలిపారు. ఇటీవల అమెరికా పర్యటనలో ఆ బృందం సభ్యులను తాను కలిసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. తనపై కాల్పులు జరిగినా, ట్రంప్ చెక్కుచెదరకుండా తన జీవితం తన దేశం కోసమే అన్న అంకిత భావంతో ఉన్నారు. ఇది ఆయన అమెరికా ఫస్ట్ అన్న స్ఫూర్తికి అద్దం పట్టింది అన్నారు మోదీ. తాను భారతదేశమ ముందు అనే భావనను నమ్మినట్లే ఆయన విశ్వాసం కన్పించిందని అందుకే తాము బాగా కనెక్ట్ అవుతామని ప్రధాని మోదీ తెలిపారు.

**పాక్‌తో శాంతి కోరితే.. ద్రోహం ఎదురైంది**

పొరుగు దేశమైన పాకిస్తాన్ తో శాంతి కోసం భారతదేశం చేసిన ప్రతి ప్రయత్నానికి అటునుంచి శతృత్వం, ద్రోహమే ఎదురైందని ప్రధాని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ముందైనా ద్వైపాక్షిక సంబంధాలను మెరుగు పరచుకోడానికి ఆదేశ నాయకత్వం ప్రయత్నిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఉభయదేశాల మధ్య సంబంధాలు కొత్తగా చిగురించాలనే భావనతోనే 2014లో ప్రధానిగా తన తొలి ప్రమాణ స్వీకార సభకు పాకిస్తాన్ ప్రధాని నవాజ్ షరీఫ్ ను ప్రత్యేకంగా ఆహ్వానించానని గుర్తుచేశారు. పాక్‌తో శాంతి కోసం చేసిన ప్రతి ప్రయత్నానికి ద్రోహం, శతృత్వంతో కూడిన ఎదురు దెబ్బలే ఎదురయ్యాయన్నారు. పాకిస్తాన్ లో సామాన్యప్రజలు శాంతినే కోరుతున్నారని తాను నమ్ముతున్నానన్నారు. తాను సార్క్ దేశాల నేతలశిఖరాగ్ర సభ ఏర్పాటు చేసినప్పుడు ప్రపంచ దేశాలు హర్షించాయని, పాకిస్తాన్ మాత్రం మైత్రీ బంధాన్ని కొనసాగించేందుకు తగిన కృషిచేయలేదని ప్రధానిమోదీ పేర్కొన్నారు.

**ఆర్ఎస్ఎస్ జీవితంలో విలువలు నేర్పింది**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ తనకు జీవితం లో విలువలు నేర్పిందని,క్రమశిక్షణ నేర్పిందని, దీనిని తాను అదృష్టంగా భావిస్తున్నానని మోదీ అన్నారు. దేశమే అత్యున్నతమైనదని, దేశానికి, ప్రజలకు సేవ చేయడం దేవుడికి సేవచేయడం లాంటిదని ఆర్ ఎస్ ఎస్ బోధిస్తుందని. ఇంత పవిత్రమైన సంస్థలనుంచి విలువలు పొందడం తన అదృష్టమని ప్రధాని అన్నారు. ఆర్ఎస్ఎస్ వంటి గొప్ప, స్వచ్ఛంద సంస్థ ప్రపంచంలో మరొకటి లేదన్నారు. ఆర్ఎస్ఎస్‌కు అనుబంధ సంస్థ విద్యాభారతి 25 వేల స్కూళ్ల ద్వారా కోట్లాది మంది విద్యార్థులకు చాలా తక్కువ ఫీజుతో విద్యాబోధన చేస్తోందన్నారు. అలాగే సేవాభారతి, వనవాసి కల్యాణ్ ఆశ్రమం, భారతీయ మజ్దూర్ సంఘ్ వంటి సంస్థల కృషిని ప్రశంసించారు.

# కెసిఆర్ పాపాల చిట్టావిప్పుతా...!

ఆదివారం జనగామ జిల్లా, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం, శివునిపల్లి లో జరిగిన 'ప్రజాపాలన – ప్రగతి బాట' వేదిక నుం చి కెసిఆర్ గత పాలనపై ఆయన విమర్శనాస్త్రాలు సంధించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో రూ.800 కోట్లతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. కెసిఆర్ కు టుంబ పాలన వల్ల ధనిక రాష్ట్రం అప్పుల ఊబిలో పడిందన్నారు. విద్యుత్ శాఖ, సింగరేణి సంస్థలకు బకాయిలు పెట్టారన్నారు.

గత సర్కార్ చేసిన అప్పులకు అసలు, మిత్తి రూ.1.53 లక్షల కోట్ల అ ప్పు బ్యాంకులకు చెల్లించామని అన్నారు. రూ.లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కూలేశ్వరంగా మారిందని వ్యాఖ్యానించారు. అధికారం పోయిందని మాజీ సిఎం ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని, అసెంబ్లీకి రాకుండా 15 నెలల్లో రూ. 58 లక్షల జీతం తీసుకున్నారని అన్నారు. కెసిఆర్ పాపాల భైరవుడని, నోరు విప్పితే అబద్ధాలు చెప్పేటోడు, పీకలదాకా తాగేటోడు, లక్ష కోట్లు దోచుకున్నోడు జాతిపిత ఎలా అవుతాడని ఎద్దేవా చేశారు. భారత జాతిపిత గాంధీకి ఈయనకు పోలికేంటని ఎద్దేవా చేశారు. గాంధీజీ సాధారణ జీవితాన్ని గడిపారని, కెసిఆర్ మాత్రం వందల ఎకరాల ఫాంహౌస్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారని దుయ్యబట్టా రు. తెలంగాణకు జాతిపిత అయ్యే అర్హతలు కొం డాలక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు ఉన్నాయని అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావే శం ప్రారంభంలో గవర్నర్ ప్రసంగంలో చెప్పింది ఇంటర్వెల్ మాత్రమేనని, బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీలో కెసిఆర్ పాపాల చిట్టాను విప్పుతానని అన్నారు. సిద్దిపేట ఎంఎల్ఎ హరీశ్‌రావు తాడిచెట్టులా పెరిగాడు కానీ ఆయనకు ఆవగింజంత తెలివిలేదని వ్యాఖ్యానించారు.

కడియం శ్రీహరి తన కోరిక మేరకే కాంగ్రెస్‌లోకి చేరారని, ఆయనకు నియోజకవర్గ అభివృద్ధి తప్పా వేరే ఆలోచన లేదన్నారు. తన సొంత పనులకు పైరవీ చేయని నిజాయితీగల నాయకుడు కడియం శ్రీహరి అని అన్నా రు. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మించనున్నామని, రూ.46 కోట్లతో 100 పడకల ఆస్పత్రి నిర్మాణం, రూ.26 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, రూ.148 కోట్లతో దేవాదుల కెనాల్ సిసి లైనింగ్ నిర్మాణం, రూ.38 కోట్లతో పంచాయతీరాజ్ బిటి రోడ్ల నిర్మాణం, రూ.5 కోట్లతో డిగ్రీ కళాశాల నిర్మాణం, స్టేషన్‌ఘన్‌పూర్ గ్రామపంచాయతీని మునిసిపాలిటీగా అప్‌గ్రేడేషన్, రూ.24 కోట్లతో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మారుమూల తండాలకు రోడ్లు, బంజారా భవన్ నిర్మాణం, రూ.102 కోట్లతో మహిళా శక్తి పథకం ద్వారా ఆర్‌టిసి బస్సులు, బ్యాంక్ లింకేజీ లోన్లు, రూ.12 కోట్లతో 5 సబ్‌స్టేషన్లు, డివిజనల్ ఆఫీస్ నిర్మాణం, రూ.250 కోట్లతో 5 వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రూ.35 కోట్లతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం తదితర పనులను చేపడుతున్నట్లు తెలిపారు. తాను ఓట్లు అడగటానికి ఇక్కడికి రాలేదని, అభివృద్ధి కోసమే వచ్చానని తెలిపారు. కడియం శ్రీహరిని బలపరచాలని ప్రజలను సిఎం పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ అంటేనే సంక్షేమం%ొ%–మంత్రి సీతక్క

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమని మంత్రి సీతక్క అన్నారు. ఇంటింటికీ ఒక్కో ఉద్యోగం అని రంగుల ప్రపంచం చూపించిన కెసిఆర్ నిరుద్యోగులను మోసం చేశారని, కానీ తమ ప్రజా ప్రభుత్వం 15 నెలల వ్యవధిలోనే 57 వేల ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. పరీక్షలు రాయకుండానే పేపర్లు లీకైన చరిత్ర బిఆర్ఎస్‌ది అన్నారు. తాము ఉద్యోగాలిస్తుంటే కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. ఒక్క సంవత్సరంలోనే రూ.21,600 కోట్లు వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు ఇచ్చినట్లు తెలిపారు. స్థానిక ఎంఎల్ఎ కడియం శ్రీహరి ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు.

విద్య, వైద్యానికి పెద్దపీట%ొ%–మంత్రి కొండా సురేఖ

ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని మంత్రి కొండా సురేఖ అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో వరంగల్‌ను హైదరాబాద్‌తో సమానంగా అభివృద్ధి చేయాలన్నారు. రాణి రుద్రమ, సమ్మక్క–సారక్క ఏలిన ప్రాంతమని, వరంగల్‌ను పర్యాటకపరంగా మరింత తీర్చిదిద్దాలని సిఎంను కోరారు. కాంగ్రెస్ ఎప్పుడూ ఇచ్చిన మాట తప్పలేదని, ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు దృఢసంకల్పంతో ముందుకెళు తున్నారని అన్నారు.


నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్‌లో చేరా%ొ%–ఎంఎల్ఎ కడియం శ్రీహరి

ఎంఎల్ఎ కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ప్రజల ఆదరాభిమానాలతో గెలిచిన తాను స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్‌లో చేరానని అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒక్క సంవత్సరంలోనే రూ.800 కోట్ల అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ఈ పనులకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, సిఎం ప్రత్యేక నిధులతో మరిన్ని ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. గత పదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలే తప్ప అభివృద్ధి జరగలేదన్నారు. రేవంత్‌రెడ్డికి టెస్ట్‌మ్యాచ్, వన్డే మ్యాచ్ అయిపోయిందని, బిఆర్ఎస్ నేతలతో టి20 మ్యాచ్ ఆడుతున్నారని వ్యాఖ్యానించారు.

# తెలంగాణ మరో శ్రీలంకలా మారబోతోంది

## :మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్ ప్రజావినికిడి,:**
తెలంగాణ మరో శ్రీలంకలా మారబోతోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో బిజెపి జిల్లా నూతన అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అంతకుముందు రగుడు చౌరస్తా నుండి పాత బస్టాండ్, అంబేద్కర్ చౌక్, కొత్త బస్టాండ్ మీదుగా ఫంక్షన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, వేములవాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చెన్నమనేని వికాస్ రావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి మాట్లాడుతూ..రాష్ట్రంలో అవినీతి అరాచక పాలన కొనసాగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే రూ.



లక్షన్నర కోట్ల అప్పులు చేసి రాష్ట్ర ప్రజలపై అధిక భారం మోపుతోందని మండిపడ్డారు.
బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రంపై రూ. 10 లక్షల కోట్ల అప్పు భారాన్ని మోపాయన్నారు. అప్పులు తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సెంట్రల్ వర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములను అమ్మడానికి చూస్తోందన్నారు. కులగణన పేరుతో రాష్ట్ర ప్రజల ఆస్తిపాస్తుల వివరాలను సేకరించి, అర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టి రాష్ట్రంలో తుపాకీ రాజ్యం తేవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీలో కాంగ్రెస్, బిఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయని వ్యాఖ్యానించారు. బిజెపి ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు ఆ రెండు పార్టీలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు కలిసి పోటీ చేసినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ చేసిన ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, ఫార్ములా ఈ రేస్, భూముల కుంభకోణం, కాళేశ్వరంతో సహా అన్ని స్కాముల్లో కెసిఆర్ కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. ఏదఏమైనా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను వదిలిపెట్టే ప్రసక్తి లేదని, తాము రాష్ట్రంలో అధికారంలోకి రాగానే వాళ్ల లెక్కలు తేలుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రం మహేష్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, ఉపాధ్యక్షుడు శీలం రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అబద్ధాలకు రేవంత్ బ్రాండ్ అంబాసిడర్

## : బిఆర్ఎస్ అగ్రనేత హరీశ్‌రావు

**హైదరాబాద్ ప్రజావినికిడి,:**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు మండిపడ్డారు. కెసిఆర్ 10 ఏళ్లు రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అలాంటి వ్యక్తిపై రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. రానే రాదు అనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి చావు కోరే రేవంత్ రెడ్డికి సంస్కారం ఉందా..? అని ప్రశ్నించారు. కెసిఆర్‌ను మార్చురీకి వెళ్ళాలి అని కోరుకున్న రేవంత్ ఒక్కో రోజులోనే మాట మార్చి బిఆర్ఎస్ పార్టీని అన్నానని అన్నారని పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ విషయంలో, ఫార్మా సిటీ భూముల విషయంలో రోజుకో మాట మార్చారని గుర్తు చేశారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్‌ను మార్చురీకి పంపుతా అనడం ఏంటి..? అని నిలదీశారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న జానారెడ్డిని కెసిఆర్ గౌరవించారనే విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం బిఆర్ఎస్ నేతలతో కలిసి హరీశ్‌రావు మీడియా సమావేశం నిర్వహించారు. అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ఫార్మా సిటీ భూముల విషయంలో తాము అధికారంలోకి వస్తే వారి భూములు తిరిగి ఇస్తామని రైతులకు చెప్పారని, ఇప్పుడు ఫోర్త్ సిటీ పేరుతో మరో 15 వేల ఎకరాలు సేకరిస్తున్నారని ధ్వజమెత్తారు. మరి ఇప్పుడు కాంగ్రెస్ నేతలను ఏమనాలని అడిగారు. ఫార్మా సిటీ భూములను తిరిగి రైతులకు ఇవ్వాలని, లేకపోతే ఫార్మా సిటీ నిర్మాణం చేసి యువతకు ఉద్యోగాలు కల్పించాలని సూచించారు.

# నైట్‌క్లబ్‌లో ప్రమాదం..
# 59 మంది సజీవ దహనం

**హైదరాబాద్ ప్రజావినికిడి,:**
నైట్‌క్లబ్‌లో సంగీత కార్యక్రమం జరుగుతున్న సమయంలో అగ్నిప్రమాదం సంభవించడంతో 59 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 155 మంది తీవ్రంగా గాయపడ్డారు. యూరప్ దేశం నార్త్ మెసిడోనియాలో జరిగిందీ ఘటన. కొకాని పట్టణంలోని పల్స్ నైట్‌క్లబ్‌లో స్థానిక పాప్ బృందం కన్సర్ట్ (సంగీత కార్యక్రమం) నిర్వహిస్తుండగా తెల్లవారుజామున 2.35 గంటల సమయంలో ప్రమాదం చోటుచేసుకుంది. కార్యక్రమంలో బాణసంచా కాల్చడంతో పైకప్పునకు మంటలు అంటుకున్నాయి. గమనించిన పాప్ బృందం వెంటనే అక్కడి నుంచి అందరూ వెళ్లపోవాలని కార్యక్రమానికి హాజరైన వారిని కోరింది. దీంతో ఏం జరిగిందో అర్థంకాని గందరగోళం మధ్య యువతీయువకులు పరుగులు తీశారు. లోపల దట్టమైన పొగ కమ్మేయడంతో ఊపిరాడని పరిస్థితి నెలకొంది. కార్యక్రమంలో దాదాపు 1500 మంది పాల్గొన్నారు. వీరిలో ఎక్కువమంది యువతీయువకులే. మరణించిన వారిలో ఇప్పటి వరకు 39 మందిని గుర్తించారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై మెసిడోనియా ప్రధానమంత్రి హ్రిస్టిజన్ మికోస్కీ ఎక్స్ వేదికగా విచారం వ్యక్తం చేశారు. ఇది మెసిడోనియాకు విచారకరమైన రోజని, చాలామంది యువతీయువకులు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. మెసిడోనియాకు ఇది పూడ్చలేని నష్టమని పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి ఒక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.


# గ్రూప్ 1 అభ్యర్థుల అనుమానాలను నివృత్తి చేయాలి:ఎంఎల్‌సి కవిత



**హైదరాబాద్ ప్రజావినికిడి,:**
గ్రూప్ 1 పరీక్షలు, ఫలితాలపై అభ్యర్థులు లేవనెత్తుతున్న అనుమానాలను ప్రభుత్వంతో పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివృత్తి చేయాలని బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల్లో జరిగిన అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో 11 విశ్వవిద్యాలయాల విద్యార్థుల ప్రతినిధులు ఆదివారం నాడు ఎంఎల్‌సి కవితను కలిసి చర్చించారు. శాసనమండలిలో ఈ అంశాన్ని లేవనెత్తాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి కవిత మాట్లాడుతూ%ొ%. పేపర్ల మూల్యాంకనంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని విద్యార్థులు తన దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. ట్రాన్స్‌లేషన్ సమస్య వల్ల ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజ్ లెక్చరర్లు సరిగ్గా మూల్యాంకనం చేయలేకపోయారని,తద్వారా మార్కుల్లో వ్యత్యాసాలు ఏర్పడ్డాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. గ్రూప్ 1 పరీక్షల్లో ప్రిలిమ్స్‌కి ఒక హాల్ టికెట్ నెంబరు, మెయిన్స్‌కి మరొక హాల్ టికెట్ నెంబరు కేటాయించడం వల్ల విద్యార్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ప్రస్తావించారు. టిజిపిఎస్‌సి విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాల్లో దాదాపు 13 వేల మంది అభ్యర్థుల ఫలితాలు వెల్లడించలేదని, ఏ కారణం చేత ఆ 13వేల మందిని ఇన్వాలిడ్‌గా ప్రకటించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్య, గౌతమ్, విద్యార్థి సంఘాల జెఎసి నాయకులు ఎల్చాల దత్తాత్రేయ, గ్రూప్ 1 అభ్యర్థులు సింధు రెడ్డి, అనూష, సత్యవతి, రవీందర్ రాథోడ్, క్రాంతి కిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానం అత్యవసర ల్యాండింగ్.. 73 మంది సేఫ్

**హైదరాబాద్ ప్రజావినికిడి,:**




శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానం అత్యవసర ల్యాండిగ్ అయింది. కౌలాలంపూర్ నుంచి వస్తున్న ఎయిర్ ఏషియా విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో పైలట్ ఎటిసికి సమాచారం అందించారు. దీంతో విమానాన్ని సురక్షితంగా ల్యాండింగ్ చేశారు. 73 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.కాగా, కొద్ది రోజుల క్రితం శంషాబాద్ విమానాశ్రయంలో తృటిలో ప్రమాదం తప్పిన విషయం తెలిసిందే. గోవా నుంచి శంషాబాద్ మీదుగా విశాఖపట్నం వెళ్తున్న విమానం ల్యాండింగ్‌కి అనుమతిచ్చారు. కానీ, ఆ విమానం ల్యాండింగ్ అవుతున్న సమయానికి మరో విమానం టేకాఫ్ అవుతుండడాన్ని పైలట్ గమనించి వెంటన విమానాన్ని తిరిగి టేకాఫ్ చేశాడు. దీంతో వెను ప్రమాదం తప్పింది

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
సోమవారం17 మార్చి 2025

# బిసి గురుకులాల్లో ప్రవేశ పరీక్ష ద్వారా 6,832 బ్యాగ్ లాగ్ సీట్లు భర్తీ

**హైదరాబాద్మార్చి 16,ప్రజావినికిడి,:**
రాష్ట్ర వ్యాప్తంగా బిసి గురుకుల పాఠశాలలో 2025%-%26 విద్యా సంవత్సరానికి 6, 7, 8, 9 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీకి ఏప్రిల్ 20న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు మహాత్మా జ్యోతిబాపూలే బిసి గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు తెలిపారు. ఇందుకు ఈ నెల 31 లోగా ఆన్ లైన్ లో www.mjptbcwreis.telangana.gov.in, https://mjptbcad-missions.org వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.6, 7, 8, 9వ తరగతుల్లో (ఇంగ్లీష్ మీడియం) మొత్తం 6,832 బ్యాగ్ లాగ్ సీట్లు ఉన్నాయని, అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష లో వచ్చిన మెరిట్ ఆధారంగా విద్యార్థుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. ప్రవేశ పరీక్షకు అర్హతగల విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని కార్యదర్శి సూచించారు.

# ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలు

## ఎమ్మెల్సీ నాగర కుంట నవీన్ రెడ్డి..


**మజీద్ మామిడిపల్లి గ్రామంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు..**

**ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన మాజీ సర్పంచ్ నాగరకుంట ఉమా ప్రవీణ్ రెడ్డి మాజీ ఎంపిటిసి కట్న మాదవి రవిందర్..**



ప్రజావినికిడి,(నందిగామ):
ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు. ఈ ఆదివారం రంగా రెడ్డి జిల్లా నందిగామ మండలంలో ని మాజీద్ మామిడిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ ఉమాప్రవీన్ రెడ్డి మాజీ ఎంపిటిసి కట్న మాదవి రవిందర్ ఆధ్వర్యంలో మజీద్ మామిడిపల్లి గ్రామం లోని మజీద్ లో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సి నాగరకుంట నవీన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఉండే ముస్లీం సోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్లు షఫీ,సత్యనారాయణ,హన్మంత్ రెడ్డి,వార్డ్ మెంబెర్స్ అబ్బాస్,శ్రీనివాస్,రాజు, శ్రీరామ్,సునీత క్రిష్ణ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు దామోదర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, జ్ఞానేశ్వర్,మోయినోద్దీన్,అన్వర్,సలీం,ఆశ్రఫ్,కే రమేష్ గౌడ్,రఘుపతి రెడ్డి,వెంకటేష్ రెడ్డి,వినోద్,రాంచెంద్రయ్య,శ్రీనివాస్ రెడ్డి,కుమ్మరి క్రిష్ణయ్య,రాంరెడ్డి ముస్లీమ్ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చౌదరిగుడా గ్రామంలో భారతీయ కిసాన్ సంగం ఆవిర్భావ దినోత్సవం



ప్రజావినికిడి (శంషాబాద్): భారతీయ కిసాన్ సంఘం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం చౌదరిగుడా గ్రామంలో భారతీయ కిసాన్ సంగం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మల్చలం మల్లేష్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించబడినది ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు నడిగడ్డ దేవేందర్ నీరటి శ్రీరాములు పాశం ప్రభాకర్ మునగాల మోహన్ పొగాకు సిద్దు మునగాల మహేష్ గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని భారతీయ కిసాన్ సంగం ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘా నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం లోనే పేదలకు ఇండ్ల సాకారం అవుతుంది..

**ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది..**

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**కార్యక్రమంలో కేశంపేట మండలం మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి..**



**ప్రజావినికిడి,(కేశంపేట):**
సొంతింటి కల స్వప్నం సాకారం కాబోతుంది. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు లభిస్తాయని,ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఎవరూ బాధపడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గం లోని కేశంపేట మండల పరిధిలోని పోమాలపల్లి గ్రామంలో ఇల్లు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.ఈ కార్యక్రమంలో పోమాలపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులతో పాటు,కేశంపేట మండల మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రేగడి చిలకమర్రి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు..

**ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**

**గెలిచిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**

**హాజరైన మండల బీఆర్ఎస్ నాయకులు..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
ఏటోర్నమెంటులోనైనా ఆటలో గెలిచి బహుమతులు అందుకునే ఆ క్షణం ఎంతో సంతోషంగా ఉంటుందని, క్రీడాకారుల ఆనందానికి వారి గెలుపు ప్రధానంగా ఉంటుందని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. షాద్నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలంలోని రేగడి చిల్కమర్రి గ్రామంలో రేగడి చిలకమర్రి ప్రీమియర్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు. టోర్నీ నిర్వాహకులు ముఖ్య అతిథి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గెలిచిన జట్లకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ, గెలుపు సంతోషం చాలా అద్భుతంగా ఉంటుందని,ఏ క్రీడలోనైనా ప్రతి క్రీడాకారులు,ప్రతి క్రీడను స్ఫూర్తిగా తీసుకొని, పూర్తి నిబద్ధతతో ఆడి, క్రీడలో గెలిచేందుకు, ప్రథమ స్థానంలో నిలిచేందుకు కష్టపడి, ఇష్టపడి,తోటి క్రీడాకారులందరినీ కలుపుకొని పోయి సమిష్టి విజయం కోసం పోరాడాలని, గెలిచేందుకు అవసరమైన అన్ని క్రీడా టెక్నిక్లను వాడి అద్భుత ప్రదర్శనను కనబరచాలని క్రీడాకారులకు సూచించారు.క్రీడల వలన క్రీడాకారులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని గ్రామస్థాయి నుండి జాతీయస్థాయి వరకు ఎదిగేందుకు పట్టుదలతో కృషి చేయాలని,మనిషిలో పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో కొందుర్గు మండలం మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,మాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచు లు



బంధులాల్, బుచ్చయ్య, నరసింహారెడ్డి,ఖలీల్, ఆంజనేయులు, ఉపసర్పంచ్ లు కుమార్,బుగ్గ రాములు నర్సిములు,హరిశ్వర్ రెడ్డి,రవి గౌడ్, యాదయ్య,శేఖర్, వీరేందర్ రెడ్డి,వేణు, రాము,శ్రీకాంత్, సందీప్,పి.శేఖర్, సత్యం,రాములు, ప్రవీణ్,ఉమెంతల్ క్రిష్ణ, నర్సిములు, రాఘవేందర్ రెడ్డి, మల్ల రెడ్డి,గుర్ల గణేష్, చిట్యాల రవి,రాజు, రాకేష్,సతీష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం.

## .షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్..

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ నియోజకవర్గంలోని చౌడరిగూడ మండలంలోని తూంపల్లి గ్రామంలో, కొందుర్గ్ మండలంలో పులుసుమామిడి గ్రామ పరిధిలోనీ అయ్యవారిపల్లి గ్రామంలో రామచంద్రపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,భూమి పూజ చేసి,పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే.మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఇందిరా ఇండ్ల కోసం ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని,విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు అవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో కొందుర్గ్,చౌదరిగూడ మండలాలకు చెందిన మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు..

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి మధ్యాహ్నం భోజనం కార్మికుల వినతిపత్రం అందజేత..**

**శాసన మండలి లో ఈ అంశం గురించి ప్రస్తావించి,న్యాయం చేయాలని కోరిన మధ్యాహ్న భోజన కార్మికులు..**

**శాసనమండలిలో కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
ఎమ్మెల్సీగా ఎన్నికైనప్పటినుండి ప్రజలందరిలో కలిసి ఉంటూ,ప్రజా సమస్యలే తన ధ్యేయంగా పరిష్కరించాలని శాసనమండలిలో వివిధ వర్గాల తరఫున తన గళం వినిపిస్తున్న నాయకుడు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి,అలాగే ఆదివారం రోజు కూడా మధ్యాహ్న భోజన కార్మికులు ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు, కార్మికులకు రావాల్సిన గౌరవ వేతనం, విద్యార్థులు మెనూ కు సంబంధించి నెల నెల రావాల్సిన బిల్లులు పెండింగ్లో ఉండడంతో, చేసిన అప్పులు తీర్చలేక,మిత్తిలు కట్టలేక,ప్రభుత్వము నుండి గత ఎనిమిది నెలలుగా రావాల్సిన నిధులు రాకపోవడంతో, మధ్యాహ్న భోజన కార్మికుల తరఫున శాసనమండలిలో తన గళం వినిపించాలని, పెండింగ్లో ఉన్న బిల్లులు సకాలంలో చెల్లించుటకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని మధ్యాహ్న భోజన కార్మికులు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డికి ఒక వినతిపత్రం ఇచ్చారు.ఒకపక్క వంట సామాన్ల ధరలు విపరీతంగా పెరగడంతో పాటు, ప్రభుత్వం నుండి నెలనెలా రావాల్సిన నిధులు రాకపోవడంతో,అలాగే పిల్లలకు ఇచ్చే మెనూ చార్జీలు పెంచకపోవడంతో, కార్మికుల జీతాలు కూడా సరిగ్గా సమయానికి రాకపోవడంతో తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నామని, పెండింగ్ జీతాల నిధుల మొత్తాన్ని వ్యక్తిగత ఖాతాల్లో వేయాలని,దీనికి సంబంధించి శాసన మండలి లో చర్చకు తీసుకురావాలని వారు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డికి విన్నవించారు. ఒకవైపు తినే వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న,బడ్జెట్లో కేటాయించిన పాత మెనూ ప్రకారమే అదే చార్జీలకు పిల్లలకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలంటే తాము తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నామని వారు ఎమ్మెల్సీ ముందు వాపోయారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం 10,000 రూపాయలకు పెంచే విధంగా ప్రయత్నించాలని, పదివేల రూపాయల వేతనాన్ని వెంటనే అమలు చేసే విధంగా బడ్జెట్లో మధ్యాహ్న భోజన పథకానికి నిధులు కేటాయించే విధంగా,కార్మికులకు గుర్తింపు కార్డులు ప్రభుత్వం ద్వారా ఇచ్చే విధంగా శాసనమండలిలో తమ తరఫున బలమైన గలం వినిపించాలని మధ్యాహ్న భోజన కార్మికులు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చి విన్నవించారు. వారి సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి వారి సమస్య ను ప్రభుత్వం ద్రుష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చి, శాసనమండలిలో కచ్చితంగా కార్మికుల తరఫున తన గళం వినిపిస్తానని మధ్యాహ్న భోజన కార్మికులకు హామీ ఇచ్చారు.


ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# ఏకగ్రీవం చేసిన మా ఊరికి అన్యాయమే జరిగింది..

సర్పంచ్ తన పొలం నుండి నీళ్లు ఇవ్వాల్సిన దుస్థితి.. - క్రాంట్రాక్టర్ కన్నీలు చెల్లింపులు గాలిలో
“మాజీ ఎమ్మెల్యే మాటలు.. గాలి మాటలే.. - గ్రామ యువకుడు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్..





**ప్రజావినికిడి,(కొందుర్గు):**
రంగారెడ్డి జిల్లాకొందుర్గు మండలం లక్ష్మీదేవుని పల్లి గ్రామ పంచాయతీ ప్రజలు గత ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఓటేయడానికి అంగీకరించారు. ఊరిని అభివృద్ధి పథంలో నడిపించాలనే సంకల్పంతో,మాజీ ఎమ్మెల్యే ఇచ్చిన హామీపై నమ్మకం ఉంచారు.ఆయన తేల్చి చెప్పిన మాట ఏకగ్రీవం చేస్తే ఎమ్మెల్యే నిధులతో పాటు టీఆర్ఎస్ పార్టీ ఫండ్ నుంచి రూ.25 లక్షలు ఇస్తాం.అని చెప్పి ఎన్నికలు ముగిసాక ఆ మాట గాలిలో కలిసిపోయింది. నిధులు రాలేదు.

నిరాశలో గ్రామం ఎన్నికల అనంతరం ఊరి అభివృద్ధికి ఒక్క పైసా కూడా విడుదల కాలేదు.ప్రభుత్వం ఇచ్చే నజరానా కూడా రాకపోవడంతో గ్రామపంచాయతీ పాలకవర్గం తీవ్ర నిరాశలో ఉంది. పంచాయతీకి ఫండింగ్ లేకపోవడంతో చాలా ప్రాజెక్టులు నిలిచిపోయాయి. ఒకానొక సందర్భంలో మిషన్ భగీరథ కింద నీళ్లు రావాల్సి ఉండగా, రాకపోవడంతో ఊరి ప్రజలకు కనీసం త్రాగునీళ్లు కూడా అందకపోవడంతో సర్పంచ్ పసుపుల నర్సింలు వ్యక్తిగతంగా తన పొలంలోని బోర్ నుంచి పైప్‌లైన్ వేసి గ్రామానికి నీళ్లు అందించారు. నాయకులు మాట తప్పినా,తన ఇజ్జతను కాపాడుకునేందుకు సర్పంచ్ ముందుకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది.ప్రజా సేవకు,అభివృద్ధికి ప్రతి గ్రామానికి పంచాయతీ భవనం ఎంతో అవసరం.కానీ,భవనం నిర్మాణం నిధులు లేక అర్థాంతరంగా ఆగిపోయింది అంగన్ వాడి భవనాన్ని గ్రామ పంచాయతీ భవనం గా మార్చుకోని నడుపుతున్నారు.మహిళా సంఘం భవనం కూడా అదే పరిస్థితి



కాంట్రాక్టర్ కన్నీళ్లు.. చెల్లింపులు గాలిలో
గ్రామంలోని రహదారుల పరిస్థితి మెరుగుపర్చాలనే లక్ష్యంతో ఇద్దరు యువకులు దామోదర్,శివ ఐదులక్షలు,సర్పంచ్ నర్సింలు ఒక ఐదు లక్షలు రూపాయలతో సీసీ రోడ్డు పనులను స్వయంగా చేపట్టారు. మూడు సంవత్సరాలు గడిచినా,ప్రభుత్వం ఆ చెల్లింపులను ఇప్పటి వరకు విడుదల చేయలేదు.అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆ యువకులు, సర్పంచ్ డబ్బులు తిరిగి వస్తాయన్న నమ్మకంతో ఎదురు చూస్తూ,ఇప్పుడు మిత్తులు కట్టలేక నిలవలేని పరిస్థితికి వచ్చారు.ప్రజా సంక్షేమానికి హామీలు.. కానీ నిధులేమీ లేవు ఎన్నికల ముందు ఇచ్చే మాటలు,ఎన్నికల తర్వాత మర్చిపోతున్న రాజకీయ నాయకుల వైఖరి ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. ఈ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చిన నాయకులు, ఇప్పుడు కనీసం గ్రామస్థుల గోడును పట్టించుకునేందుకు కూడా ముందుకు రావడం లేదు.గ్రామానికి న్యాయం జరగాలంటే ఎవరు ముందుకు వస్తారు? లక్ష్మీదేవుని పల్లి గ్రామ ప్రజలు తమ సమస్యలను ఎవరైనా పట్టించుకుంటారా? అనే అనుమానంలో ఉన్నారు.అభివృద్ధి పేరుతో హామీలు ఇచ్చి మరీ ఇలా మోసం చేయడం ఎంత వరకు సమంజసం? అని వారు వాపోతున్నారు దయచేసి ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే అయినా మా గ్రామాన్ని పట్టించుకుని న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

## కొత్తూరు రైల్వే క్రాసింగ్ నుండి కుమ్మరి గూడ జంక్షన్ బీటి రోడ్డు పనులు ప్రారంభం చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మున్సిపాలిటీలో హెచ్ఆర్డీసీఎల్ ద్వారా మంజూరైన కొత్తూరు రైల్వే క్రాసింగ్ నుండి కుమ్మరి గూడ జంక్షన్ వరకు 32 కోట్ల వ్యయం తో నిర్మించే(2.60 KM ) బిటి రోడ్డు పనులను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేణుగోపాల్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి,మాజీ సర్పంచ్ జగన్,మాజీ ఎంపీటీసీ ఇందూరి శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివకుమార్ గౌడ్, మహేష్ గౌడ్,బాల్ రెడ్డి, చంద్రయ్య గౌడ్, విజయపాల్ రెడ్డి, చిలకమర్తి నరసింహ,హాసన్, విక్రమ్,పాశం కృష్ణ,గోవింద్ నాయక్ పాల్గొన్నారు.

## మొగిలిగిద్ద గ్రామం లో కేంద్ర ఎన్ ఆర్ జి ఎస్ నిధుల రోడ్డు ని ప్రారంభించిన బీజేపీ నాయకులు అందే బాబయ్య..వెంకటేష్ గుప్తా.



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** షాద్ నగర్ నియోజకవర్గం ఫారూఖ్ నగర్ మండలం లోని మొగిలిగిద్ద గ్రామం కేంద్ర నిధులు ఎన్ ఆర్ జి ఎస్ క్రింద విడుదల ఐన కోట్ల రూపాయలతో గ్రామంలో వేస్తున్నటువంటి వివిధ రోడ్లను ఆదివారంరోజు భారతీయ జనతా పార్టీ నాయకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య సీనియర్ నాయకులు వెంకటేష్ గుప్తా బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ మండల అధ్యక్షులు పిట్టల సురేష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీ అరుణమ్మ కు ప్రధాన మంత్రి కి ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈకార్యక్రమంలో పోగుల నర్సింలు,అంబటి శివశంకర్,పిల్లి సురేష్ , మైస సురేష్, మాధగారి రాఘవేందర్,మాధగారి మహేష్,మల్లెల ఆనంద్,సార అంజయ్య గ్రామ యువకులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవం చేసిన కార్పొరేటర్ పవన్ కుమార్..

ప్రజావినికిడి,(క్రొత్తపేట):కొత్తపేట డివిజన్ పరిధిలోని 1.సత్యనగర్ జానప్రియా, 2.మానస ఎంక్లేవ్, 3.మోహన్ నగర్ జానప్రియ,4. స్నేహపుర5. కాలనీలలో47 లక్షల వ్యయంతో నూతన ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేయడం జరుగుతుంది.ఈ సందర్భంగా ఆదివారం రోజు సత్యనగర్ జనప్రీయ అపార్ట్మెంట్ లో ఏర్పాటు చేసినటువంటి ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవం కాలనీ వాసులు నిర్వహించడంతో స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పాల్గొనడం జరిగింది.అనంతరం వారి చేతుల మీదుగా కాలనీ వాసుల సమక్షంలో ఓపెన్ జిమ్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాలనీ వాసులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అపార్ట్మెంట్ ప్రజలు అందరూ ప్రతి ఒక్కరు ఓపెన్ జిమ్ ను సద్వినియోగం చేసుకోవాలని అందరూ ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలి తెలియజేశారు. మరియు 1.తెలంగాణ పార్క్, 2.ప్రజనివస్ ఫేస్ 1 లో కూడా నూతన ఓపెన్ జిమ్ లకు ప్రపోజల్ పెద్దటం జరిగిందని తొరలో అక్కడ కూడా ఏర్పాటు చేయిస్తామని తెలియజేశారు.ఈ ప్రారంభోత్సవంలో అపార్ట్మెంట్ అధ్యక్షుడు స్వామి,సెక్రెటరీ కిషోర్,శ్రీనివాస్ , భను ప్రసాద్, రామోహన్ రెడ్డి, పృథ్వీ,నాయకులు మంచి రాజేష్,వెంకట్ రెడ్డి,తోట మహేందర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ క్రీడతో మానసిక ఆరోగ్యం.. ఆత్మవిశ్వాసం పెంపొందుతాయి..

**బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్..**

**వెంకిర్యాల గ్రామంలో బహుమతులను ప్రధానం చేసిన మురళీకృష్ణ యాదవ్..**

**మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆర్థిక సహకారంతో బహుమతులు ప్రధానం..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
క్రికెట్ క్రీడతో మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాస%శీ% పెంపొందుతాయని బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్ అన్నారు.ఆదివారం షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలం వెంకిర్యాల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.క్రీడల పోటీలలో విజయాలు, పరిచయాలు సహజమని,ఓటమిని అంగీకరించడం, విజయంతో క్రమశిక్షణను నేర్చుకోవడం వంటివి అలవర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా క్రికెట్ క్రీడతో క్రమశిక్షణ, ఓర్పు,నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని,ఈ క్రీడను ఆడిన, తిలకించిన మానసిక ప్రశాంతత కలుగుతుందని అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు సైతం అన్ని క్రీడా అంశాలలో రాణించడం సంతోషకరమని, చదువుతోపాటు క్రీడల్లో రాణించి సమాజంలో ప్రత్యేక గుర్తింపును పొందాలని కోరారు.గ్రామంలో నిర్వహించిన క్రీడల పోటీలకు నిర్వహణ, బహుమతుల ప్రధానానికి మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ రూ.25 వేల నగదును ప్రత్యక్షంగా అందజేయడం పట్ల గ్రామ క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,మాజీ సర్పంచులు గోవిందు, భీమయ్య,నాయకులు లింగం గౌడ్,అబ్దుల్ కలాం,రవి గౌడ్,ధీమ గణేష్,శేఖర్ గౌడ్, చెన్నయ్య,వెంకటేష్ తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాలనీవాసులకు మౌలిక సదుపాయాలు కల్పించడమే నా లక్ష్యం..

**ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..**



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
ఆదివారం రోజు హయత్ నగర్ డివిజన్ కమర్షియల్ టాక్స్ కాలనీ నందు జైహింద్ పార్కు వద్ద జరిగిన కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ముందుగా చుట్టుపక్కల కాలనీవాసులు సుధీర్ రెడ్డి దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారు.దానిలో భాగంగా చుట్టుప్రక్కల కాలనీలు అయిన బ్లడ్ బ్యాంక్ కాలనీ,సిటిఓ కాలనీ,ఖాది బోర్డు కాలనీ,కమర్షియల్ టాక్స్ కాలనీ,వాసవి కాలనీల వాసులకు సరిఅయిన డ్రైన్ ఔట్ లేట్ లేక మురుగునీరు మొత్తం రోడ్ల మీద పొంగిపొర్లుతున్నాయి అని అన్నారు.అలాగే మంచినీటి సౌకర్యం,సీ.సీ.రోడ్లు,కరెంటు స్తంభాలు నిర్మించాలని కోరారు.అలాగే ముఖ్యంగా ఇట్టి జైహింద్ పార్క్ పూర్తి అయి దాదాపు ఒక సంవత్సరం క్రితం పూర్తి కావడం జరిగింది అని,గత కొన్ని రోజుల క్రితం మీరు అదేవిధంగా మీ భారస నాయకులు చేసిన పోరాటం వల్ల ఇట్టి పార్క్ ప్రారంభం కావడం జరిగింది.అని గుర్తు చేశారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,ఇట్టి పార్క్ ప్రారంభం కావడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.అలాగే మురుగునీరు పోవడానికి ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు.అతి త్వరలోనే నూతన డ్రైన్స్ నిర్మించడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు.డ్రైన్స్ నిర్మించాక మంచినీరు అలాగే రోడ్లు నిర్మించడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే ఎక్కడెక్కడ కరెంటు స్తంభాలు అవసరమో గుర్తించి తగు స్తంభాలు ఎర్పాటు చేసి,స్ట్రీట్ లైట్స్ వెయిస్తామని తెలిపారు.అలాగే నియోజకవర్గ పరిధిలోని శివారు ప్రాంతాల్లో ఉన్న కాలనీవాసులకు మౌలిక సదుపాయాలు కల్పించడమే తన లక్ష్యం అని అన్నారు.అలాగే 118 జీ.ఓ.విషయంలో ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.రెండు రోజుల క్రితం మేము అట్టి పార్కుల్లో పర్యటించనప్పుడు ప్రజలు మమ్మల్ని మిగతా కన్వియన్స్ డీడ్ లు కూడా ఇప్పించాలని కోరడం జరిగింది.అట్టి విషయంలో మేము ముఖ్యమంత్రి ని కలుస్తాము అని చెప్పగానే,అట్టి విషయం తెలుసుకున్న మధుయాష్కీ వెంటనే మరుసటి రోజు మార్నింగ్ వాక్ పేరిట అట్టి కాలనీ నందు పర్యటించి నేను కూడా ముఖ్యమంత్రి దగ్గరకు తీసుకెళ్తా అని చెప్పడం విడ్డురాం అని అన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని మిగతా కన్వియన్స్ డీడ్ ఇవ్వకుండా అడ్డుపడుతున్నారని అన్నారు.దీనికి పూర్తిగా నైతిక బాధ్యత కాంగ్రెస్ పార్టీ భరించాల్సి ఉంటుందని,కావున ప్రజా ఆందోళనకు గురికావొద్దు అని అంటే వెంటనే మిగిలిన వారికి కన్వియన్స్ డిడ్ లు ఇవ్వాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,డివిజన్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్,మాజీ అధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్,సీనియర్ నాయకులు మల్లీశ్వరి రెడ్డి,భాస్కర్ సాగర్,గుజ్జ జగన్ మోహన్,పరమేష్,యనాల కృష్ణ రెడ్డి,స్కైలాబ్,నగేష్,లక్ష్మణ్,సందీప్,మనోజ్ మరియు వివిధ కాలనీల అధ్యక్షులు వెంకటేశ్వర్లు,నర్సింహారెడ్డి,గణేష్ రెడ్డి,రవి అన్ని విభాగాల ముఖ్య నాయకులు,మహిళ నాయకురాలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# నాణ్యమైన రుచులతోనే మనుగడ

## :ప్రముఖ సినీ నటి అనన్య నాగల్ల.

## చింతల్ మెయిన్ రోడ్. వనస్థలిపురంలోని రాఘవేంద్ర హొటల్ పక్కన లో
## స్వీట్ వన్ స్వీట్ హౌస్ ప్రారంభం



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
భోజన ప్రియులకు రుచికరమైన స్వీట్లు అందజేసినప్పుడే షాపు మనుగడ సాగిస్తాయని ప్రముఖ సినీనటి అనన్య నాగల్ల అన్నారు.ఆదివారం సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన "స్వీట్ వన్ స్వీట్ హౌస్" సాంప్రదాయ రుచులు ను ఆమె ముఖ్య అతిథిగా హాజరై స్వీట్ హౌస్ ఎండి.ఎన్.శంకర్ నారాయణ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నాణ్యమైన తీపి తినుబండారాలను అందించాలని షాపు నిర్వాహకులకు సూచించారు.స్వీట్ హౌస్ ఎండి. ఎన్.శంకర్ నారాయణ మాట్లాడుతూ, నగరంలోని వనస్థలిపురంలో మొదటి బ్రాంచ్ చింతల్ ప్రధాన రహదారి వద్ద రెండో బ్రాంచి ప్రారంభించామని అన్నారు.కస్టమర్ దేవుళ్లకు రుచి,శుచి తో తినుబండారాలను అందజేస్తూ మెరుగైన సేవలను అందజేస్తామని తెలిపారు.సుమారు 50 పైగా స్వీట్లను స్వయంగా తయారుచేసి అమ్మడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కేఎం.గౌరీశ్,మిత్రులు ఆర్.వాసు,భాను ప్రసాద్,జె. ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.

# రాజ కోట బిర్యానీ హొటల్ ప్రారంభం






**ప్రజావినికిడి,(నాగోల్):**
నాగోల్ ముఖ్య కూడలిలో రాజ కోట బిర్యానీ హొటల్ ను కుటుంబ సభ్యులతో ప్రారంభోత్సవం చేశారు.హొటల్ నిర్వాహకులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ,మా వద్ద ప్రత్యేకంగా బిర్యానీ, కబాబ్స్,బాదం పాలు నాన్ వెజ్ కు సంబంధించిన అన్ని రకములైన కర్రీస్ లభిస్తాయని అదేవిధంగా శుచి శుభ్రతతో అనుభవజ్ఞులైన మాస్టర్ లచే వంటకాలు చేయించి ప్రజలకు మంచి ఆహారాన్ని అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఈ ప్రాంత ప్రజలు మా హొటల్ కు వచ్చి మీకు కావాల్సినటువంటి నాన్ వెజ్ రుచులను ప్రజల కు అందిస్తామని హొటల్ నిర్వాహకులు తెలిపారు.ఈ హొటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# హైపర్‌లూప్ 'పాడ్'..
# అరగంటలో 350 కిలోమీటర్ల ప్రయాణం




**చెన్నై:** భూమి మీద విమాన వేగంతో ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చే హైపర్‌లూప్ ప్రాజెక్టుపై కీలక ప్రకటన చేశారు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్. ఆసియాలో అతి పొడవైన హైపర్‌లూప్ ట్యూబ్ (410 మీ) త్వరలో అందుబాటులోకి రానుందన్నారు. ఇదే సమయంలో 'పాడ్'(రైలు బోగీ) నమూనాకు సంబంధించిన ఓ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తాజాగా ఐఐటీ మద్రాస్‌లోని హైపర్‌లూప్ ట్రాప్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ సహాయంతో అభివృద్ధి చేస్తున్న హైపర్‌లూప్ ట్యూబ్ పరిశీలించారు. అనంతరం, ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'భారత్‌లో త్వరలోనే ప్రపంచంలోనే అతి పొడవైన హైపర్‌లూప్ ట్యూబ్ అవుతుంది. దీని పొడవు 410 మీటర్లు ఉంటుంది. రానున్న కాలంలో మరో 40 మీటర్లు పొడగిస్తాం. ఆసియాలోనే అతి పొడవైన హైపర్‌లూప్ ఇది. హైపర్‌లూప్ రవాణా కోసం స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించి అభివృద్ధి చేశాం. ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉన్న హైపర్‌లూప్ రవాణా సాంకేతికత ఇప్పటివరకు నిర్వహించిన పరీక్షల్లో మంచి ఫలితాలను ఇచ్చింది. త్వరలోనే అందుబాటులోకి వస్తుందనుకుంటున్నాం' అని అన్నారు. మరోవైపు.. మంత్రి అశ్విని వైష్ణవ్ ట్విట్టర్ వేదికగా.. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన వీడియోను విడుదల చేశారు. హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్‌ను రైల్వే మంత్రిత్వశాఖ తోడ్పాటుతో మద్రాస్ ఐఐటీ అభివృద్ధి చేసింది. ఈ తరహా రవాణా వ్యవస్థ సాకారమైతే 350 కిలోమీటర్ల దూరంలోని గమ్యస్థానాన్ని అరగంటలోపే చేరుకోవచ్చు. హైపర్‌లూప్‌ను ఐదో రవాణా విధానంగా అభివర్ణిస్తారు. హైపర్‌లూప్ టెక్నాలజీలో హైపర్‌లూప్ అనేది ఓ ప్రత్యేక నిర్మాణం. బాహ్యంగా అంటే రైలు మార్గంపై గానీ.. రైలుకు వెలుపల గానీ ఎటువంటి గాలి అసలుండదు. ఈ హైపర్ లూప్ వాక్యూం రూపంలో ఉన్న గొట్టాలలో ప్రయాణిస్తుంది. దీని కారణంగా దాని మీద ఏరోడైనమిక్ ప్రభావం ఉండదు. అంటే ఏ విధమైన బాహ్యపరమైన ఒత్తిడి రైలుపై గానీ.. దాని వేగంపై గానీ ప్రభావం చూపే అవకాశం లేదు. ఈ కారణంగానే హైపర్ లూప్ టెక్నాలజీలో రైలు అత్యంత వేగంగా ప్రయాణిస్తుందనేది ఓ సిద్ధాంతం. వీటిలో రైలు బోగీలను పోలిన పాడ్‌లు ప్రయాణిస్తాయి. సాధారణంగా భూమిపై ప్రయాణించే వాహనాలకు గాలి అనేది పెద్దగా ఆటంకం. దానివల్ల అవి ఒక పరిమితికి మించిన వేగంతో రోడ్డుపై వెళ్లడం సాధ్యంకాదు. కానీ గాలి పీడనం బాగా తక్కువగా ఉండే హైపర్ ల్యూబ్ ట్యూబ్‌లోకి బోగీని ప్రవేశపెడితే, దాని వేగంగా వెళ్లొచ్చు. గంటకు వెయ్యి కిలోమీటర్ల వేగాన్ని ఇవి అందుకునే వీలుందని చెబుతున్నారు.

## లీలావతి ఎవరు?
## ఆమె పేరుతో ఉన్న ఆస్పత్రి ఎందుకు చిక్కుల్లో పడింది?




**ముంబై:** మహానగరం ముంబైలోని సుప్రసిద్ధ లీలావతి హాస్పిటల్ గురించి ఎప్పుడో ఒకప్పుడు వినేవుంటారు. ముంబైలోని ప్రముఖులైవరైనా అనారోగ్యానికి గురైనప్పుడు లీలావతి ఆస్పత్రిలో చేరారనే వార్తలను మనం అప్పుడప్పుడూ వినేవుంటాం. ఇటీవల బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ కత్తిపోట్లకు గురైనప్పుడు, ఆయనను చికిత్స కోసం లీలావతి ఆస్పత్రిలోనే చేర్చారు. ఇప్పుడు ఈ ఆస్పత్రి మరోసారి వార్తల్లో నిలిచింది. దీనిని నడుపుతున్న ఛారిటబుల్ ట్రస్ట్ అవినీతికి పాల్పడిందనే వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఈ ఛారిటబుల్ ట్రస్ట్ ఇటీవల.. ఇదే ట్రస్ట్‌కు చెందిన మాజీలు, సంబంధిత వ్యక్తులు రూ. 1,500 కోట్లకు పైగా నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించింది. ఈ ఉదంతంలో లీలావతి కీర్తిలాల్ మెహతా మెడికల్ ట్రస్ట్ (ఎల్‌కేఎంఎంటీ)తో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)లు వేర్వేరుగా బాంద్రా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాయి. ప్రముఖ వజ్రాల వ్యాపారవేత్త కీర్తిలాల్ మెహతా తన భార్య లీలావతి మెహతా పేరు మీద ఈ ఆసుపత్రిని నిర్మించారు. ఇందుకోసం ఆయన లీలావతి కీర్తిలాల్ మెహతా మెడికల్ ట్రస్ట్‌ను నెలకొల్పారు. లీలావతి ఆస్పత్రికి 1997లో పునాది వేశారు. ముంబైలో మెరుగైన ఆరోగ్య సేవలను అందించడమే లక్ష్యంగా ఈ ఆస్పత్రి ఏర్పాటయ్యింది. దీనిలో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన యంత్రాలు, శిక్షణ పొందిన సిబ్బంది ఉన్నారు. కీర్తిలాల్ మెహతా 2002లో అనారోగ్యానికి గురయ్యారు.దీంతో ఆయన సోదరుడు విజయ్ మెహతా ట్రస్ట్ పగ్గాలు చేపట్టారు. 2006లో విజయ్ మెహతా తన కొడుకు, మేనల్లుళ్లను అక్రమంగా ట్రస్టీలుగా చేసి, కిషోర్ మెహతాను శాశ్వత ట్రస్టీ పదవి నుంచి తొలగించారనే ఆరోపణలు వినిపించాయి. అయితే 2016లో కిషోర్ మెహతా తిరిగి ట్రస్టీ అయ్యారు. ఆయన ఈ బాధ్యతలను ఎనిమిది సంవత్సరాలు పాటు నిర్వహించారు. 2024లో కిషోర్ మెహతా మరణానంతరం అతని కుమారుడు ప్రశాంత్ మెహతా శాశ్వత ట్రస్టీగా మారి, ఆసుపత్రి ఆర్థిక రికార్డులను ఆడిట్ చేయించారు. ఈ నేపథ్యంలో పలు అక్రమాలు వెలుగు చూశాయి. ఇప్పుడు దీనిపై దర్యాప్తు జరుగుతోంది.

## పుట్టిన ఏడాదికే తల్లి వెంటే జైలుకు పసిబిడ్డ.. పాపం ఈ చిన్నారికి ఎంత కష్టమొచ్చిందో



**బెంగళూరు :** ప్రసవించిన 14రోజులకే అనివార్య కారణాలతో రూ.60వేలకు విక్రయమైన ఏడాది వయస్సున్న పసిబిడ్డ ప్రస్తుతం తల్లితో పాటు జైలు చేరిన విషాదం ఘటన కర్ణాటకలో చోటు చేసుకుంది. బళ్లారి గౌతం నగర్ నివాసి యల్లమ్మ గతేడాది ఫిబ్రవరిలో బీఎంసీఆర్‌సీలో పసిబిడ్డకు జన్మనించింది. ఈమె భర్త చనిపోయాడు. తనకు ఆ బిడ్డ వద్దని రూపనగుడి రోడ్డు నివాసి నవీన్ కుమార్‌కు రూ.60వేలకు విక్రయించింది. ఈ విషయాన్ని తెలుసుకున్న బాలలరక్షణ శాఖ సహాయ వాణికి గత ఆగస్ట్ 5న సమాచారం రావడంతో వారు బళ్లారి గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు జరిపి పసిబిడ్డను ఆంధ్రప్రదేశ్‌లోని ఆలూరు నుంచి తీసుకొచ్చారు. బిడ్డను కొనుగోలు చేసిన నవీన్ కుమార్, విక్రయించిన బిడ్డ తల్లి యల్లమ్మను అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆ బిడ్డను బళ్లారి జైల్లో ఉన్న సొంత తల్లి వద్దకే చేర్చారు. ఈ కేసులో విక్రయించిన,కొనుగోలు చేసిన వారికి 10ఏళ్ల శిక్ష ఉంటుంది. కోర్టులో నేరం రుజువైతే తల్లితో పాటు బిడ్డ కూడా శిక్ష అనుభవించాలా? లేక బాలల రక్షణ శాఖలోని అమ్మఒడి ఆశ్రమంలో ఉంటుందా? అనే సందేహం తలెత్తుతోంది. కాగా, తల్లి వద్దు అనుకున్న బిడ్డను సంతానం లేని దంపతులు గత ఏడాది నుంచి పెంచి పోషించి తల్లి ప్రేమకు నోచుకునేలా చేసిన ఆ తల్లిదండ్రులకే దత్తత ఇస్తే బాగుంటుందని సమాజ శ్రేయోభిలాషులు అభిప్రాయపడ్డారు.

## మిజోరం వండర్ కిడ్‌కి అమిత్ షా స్పెషల్ గిఫ్ట్




**మిజోరాం:** ఈశాన్య రాష్ట్రాల్లో పర్యటిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా.. ఓ చిన్నారికి గిటార్‌ను బహుమతిగా ఇచ్చారు. శనివారం మిజోరాంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ సమయంలో ఏడేళ్ల చిన్నారి ఎస్తేర్ లాల్దుహవ్మి హనామ్టే వందేమాతరాన్ని పాడింది. ఆ చిన్నారిని అభినందిస్తూ గిటార్‌ను బహుమతిగా ఇచ్చారు. ఆ చిన్నారిని "వండర్ కిడ్"గా అభివర్ణించిన అమిత్ షా.. భారత్‌పై ప్రేమ మనల్ని ఏకం చేసిందన్నారు. "చిన్నారి ఎస్తేర్ వందేమాతరాన్ని పాడి నా హృదయాన్ని కదిలించింది.. ఏడేళ్ల చిన్నారికి దేశంపై ఉన్న ప్రేమ తన పాటలో కనిపించింది' అంటూ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఆ చిన్నారి పాట వీడియోను కూడా ఆయన పంచుకున్నారు. కాగా, 2020లో 'మా తుజే సలామ్' పాట వీడియోతో అందరి దృష్టిని ఆకర్షించిన ఎస్తేర్.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆమె అనేక అవార్డులను కూడా అందుకుంది.


## లక్కీ భాస్కర్ స్ఫూర్తితో భారీ మోసం.. కానీ చివరకు..



సత్యదేవ్ హీరోగా నటించిన జీబ్రా సినిమాలో హీరో, హీరోయిన్, హీరో ఫ్రెండ్ ముగ్గురు కలిసి కస్టమర్ల బ్యాంకు ఖాతాల్లోంచి తెలివిగా డబ్బు కొట్టేస్తారు. దొరికిపోయే అవకాశం ఉండటంతో ఆ డబ్బుని మళ్లీ కస్టమర్ల ఖాతాల్లోకి పంపించేస్తారు. నేరం బయటపడకుండా తప్పించుకుంటారు. లక్కీ బాస్కర్ సినిమాలో హీరో బ్యాంకులోంచి డబ్బులు కొట్టేసి, అక్రమ వ్యాపారాలు చేస్తుంటాడు. సమయానికి డబ్బుల్ని మళ్లీ బ్యాంకులో జమ చేస్తుంటాడు. సినిమా చివరి వరకు పోలీసులకు దొరకడు. అయితే, నిజ జీవితంలో మాత్రం ఓ బ్యాంకు ఉద్యోగి నేరం చేసి, పోలీసులకు పట్టుబడిపోయింది. ఓ ప్రముఖ బ్యాంకులో డిప్యూటీ మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆమె ఓ వృద్ధ జంటను మోసం చేసింది. వారి దగ్గరినుంచి పక్కా ప్లాన్ ప్రకారం లక్షల రూపాయల డబ్బులు కొట్టేసింది. తర్వాత పాపం పండి దొరికిపోయింది. ఉద్యోగం పోవటమే కాదు.. జైలు పాలయ్యే పరిస్థితి వచ్చింది.

### పక్కా ప్లాన్‌తో మోసం..

మేఘన అనే మహిళ బెంగళూరులోని ఓ ప్రముఖ బ్యాంకులో డిప్యూటీ మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తోంది. గిరినగర్‌లో ఆ బ్యాంకు ఉంది. అదే ప్రాంతానికి చెందిన వృద్ధ జంటకు ఆ బ్యాంకులో జాయింట్ అకౌంట్‌తో పాటు, ఎఫ్‌డీ కూడా ఉంది. బ్యాంకు ఖాతా లావాదేవీలకు సంబంధించి మేఘన వృద్ధురాలికి సాయం చేస్తూ ఉండేది. ఆ వృద్ధురాలు తన కుటుంబానికి సంబంధించిన ప్రతీ విషయాన్ని మేఘనకు చెబుతూ ఉండేది. చామరాజపేట్‌లోని తమ ఇళ్లు అమ్మబోతున్నట్లు, పెద్ద మొత్తంలో డబ్బు రాబోతున్నట్లు ఆ వృద్ధురాలు చెప్పింది. కొద్దిరోజుల తర్వాత వృద్ధురాలి బ్యాంకు అకౌంట్‌లో కోటి రూపాయలు డిపాజిట్ అయింది. ఆ డబ్బుపై మేఘన కన్నుపడింది. భర్త, స్నేహితులతో కలిసి ఆ డబ్బులో కొంత భాగం కొట్టేయాలని ప్లాన్ చేసింది. ఆ వృద్ధురాలు బ్యాంకుకు వెళ్లినపుడు.. బాండ్స్ ఎక్స్‌పేర్ అయిపోయాయని మేఘన చెప్పింది. కొత్త బాండ్లు కొనడానికి కొన్ని డాక్యుమెంట్లు కావాలని అంది. మరుసటి రోజు వృద్ధురాలి ఇంటికి వెళ్లి వారి అకౌంట్‌లోని డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయానికి అవసరమైన అన్ని డాక్యుమెంట్లను తీసుకుంది. అవసరమైన చోట సంతకాలు పెట్టించుకుంది. ఆ తర్వాత 50 లక్షల రూపాయల్ని వేరే అకౌంట్‌కు పంపుకుంది. ఓ రోజు వృద్ధ దంపతులు అకౌంట్‌లో ఉన్న డబ్బులు చెక్ చేసుకున్నారు. 50 లక్షలు తక్కువగా ఉన్నాయి. ఆ డబ్బులు మొత్తం 13వ తేదీన వేరే అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ అయినట్లు తెలిసింది. దీంతో అనుమానం వచ్చిన వృద్ధురాలు బ్యాంకుకు వెళ్లింది. మేఘనను నిలదీసింది. 'మీరు చెప్పినట్లే డబ్బులు వేరే వాళ్లకు ట్రాన్స్‌ఫర్ చేశా'అంటూ బుకాయించింది. మోసపోయామని గుర్తించిన ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మేఘనను అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయటపడింది. విలాసాలకు అలవాటు పడ్డ ఆమె ఇలా మోసానికి పాల్పడ్డట్టు తేలింది. లక్కీ బాస్కర్ సినిమా స్ఫూర్తితో డబ్బు కొట్టేసినట్లు మేఘన చెప్పింది. తనకు డబ్బు కొట్టేసే ఉద్దేశం లేదని,వ్యాపారంలో డబ్బులు పెట్టి, మళ్లీ తిరిగి ఇచ్చేదామనుకున్నానని చెప్పింది. పోలీసులు ఆ మొత్తం డబ్బును సీజ్ చేశారు.




# పుష్ప 3’ వచ్చేది అప్పుడే..


## క్లారిటీ ఇచ్చిన మైత్రీ మూవీ మేకర్స్

అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం ‘పుష్ప 2 ది రూల్’ . సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయికగా నటించింది. గతేడాది డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన విషయం తెలిసిందే. దాదాపు రూ.1800 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి ప్రభాస్ బాహుబలి 2 పేరు మీద ఉన్న అత్యధిక వసుళ్ల రికార్డును అధిగమించింది. అయితే ఈ సినిమా చివరిలో పార్ట్ 3 ఉండబోతుందంటూ చిత్రబృందం హింట్ ఇచ్చి వదిలేసింది.పుష్ప 3 ది ర్యాంపేజ్ అంటూ 3వ భాగం రాబోతుండగా.. అసలు ఈ ప్రాజెక్ట్ ఉంటుందా అనే డౌట్ అటు అల్లు అర్జున్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్‌కు కూడా కలిగింది. అయితే 3వ భాగం ఉందని తాజాగా తెలిపాడు ఈ చిత్ర నిర్మాత మైత్రీ మూవీ మేకర్స్ అధినేత రవిశంకర్. ఆయన నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తుండగా.. నితిన్ కథానాయకుడిగా నటిస్తున్నాడు. ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రయూనిట్ విజయవాడలోని దుర్గమ్మను దర్శించుకుంది. అనంతరం చిత్రనిర్మాత ప్రెస్‌మీట్‌తో మాట్లాడుతూ.. రిపోర్టర్స్ పుష్ప 3 ప్రస్తావన తీసుకురాగా.. పుష్ప 3పై రవిశంకర్ స్పందిస్తూ.. పుష్ప 3 ర్యాంపేజ్ ఉందని.. వచ్చే ఏడాది షూటింగ్ ప్రారంభించి.. 2028లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు రవిశంకర్ వెల్లడించాడు.

# నాకు పెళ్లి అంటూ వస్తున్న వార్తలను దయచేసి నమ్మవద్దు



తన పెళ్ళి గురించి సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని దయచేసి నమ్మవద్దు అంటూ హీరోయిన్ నిధి అగర్వాల్ విజ్ఞప్తి చేశారు. తెలుగు, తమిళ చిత్రాలతో బిజీ హీరోయిన్‌గా మారిన నిధిపై రీసెంట్‌గా పెళ్లి వార్తలు వైరల్ అయిన విషయం తెలిసిందే. ఈ వార్తలను ఆమె ఖండించింది. ప్రస్తుతం టాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న ఆమె.. రవి మోహన్ నటించిన ‘భూమి’ అనే చిత్రం ద్వారా కోలీవుడ్‌లో అడుగుపెట్టారు. ఆ తర్వాత శింబుతో ‘ఈశ్వరన్’, ఉదయనిధితో ‘కళగ తలైవన్’ సినిమాల్లో నటించారు. ఆ తర్వాత ఒక్క తమిళ చిత్రంలోనూ నటించలేదు. నిధి అగర్వాల్ తమిళ్‌లో సినిమాకు సంతకం చేసి మూడేళ్ళు అయింది. దీనికి కారణం లేకపోలేదుతెలుగులో పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా రూపొందుతున్న ‘హరిహర వీరమల్లు’, రెబల్ స్టార్ ప్రభాస్ ‘రాజాసాబ్’ పాన్ ఇండియా మూవీల్లో నటిస్తున్నారు. ఈ రెండు మూవీలు ఈ యేడాది ప్రేక్షకుల ముందుకురానున్నాయి. ‘హరిహర వీరమల్లు’ మూవీలో నటించేందుకు ఒప్పందంపై సంతకాలు చేసే ముందు.. ఈ సినిమా షూటింగ్ పూర్తయ్యేంత వరకు మరో సినిమాలో నటించకూడదన్న షరతుకు అంగీకరించారు. ఫలితంగా నిధి అగర్వాల్ మూడేళ్ళుగా మరో కొత్త చిత్రంలో నటించలేని పరిస్థితి నెలకొంది. అదే సమయంలో నిధి అగర్వాల్ పెళ్ళి చేసుకోబోతున్నారంటూ ప్రచారం సాగుతోంది. దీన్ని ఆమె తోసిపుచ్చారు. ఇలాంటి ప్రచారాన్ని దయచేసి నమ్మవద్దని పేర్కొన్నారు. ప్రస్తుతం తన ధ్యాసంతా నటిగా సరికొత్త పాత్రలు చేసేపైనే ఉందని, కావాలని కొందరు పెళ్లి అంటూ వార్తలు పుట్టిస్తున్నారని ఆమె చెప్పుకొచ్చారు. త్వరలోనే తన నూతన ప్రాజెక్ట్‌ల ప్రకటన వస్తుందని తెలిపారు.



# ఏంటీ.. అనుష్క- క్రిష్ ఘాటి విడుదల వాయిదా పడనుందా..?

టాలీవుడ్‌తోపాటు పాన్ ఇండియా స్థాయి స్టార్ డమ్ సంపాదించుకున్న భామల్లో టాప్‌లో ఉంటుంది బెంగళూరు భామ అనుష్కా శెట్టి . ఈ బ్యూటీ కాంపౌండ్ నుంచి వస్తోన్న పాన్ ఇండియా చిత్రం ఘాటి ( Ghaati ). తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.ఈ మూవీని ఏప్రిల్ 18న విడుదల చేయనున్నట్టు యూవీ క్రియేషన్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదలకు ఇంకో నెల రోజుల సమయమే ఉంది. అయితే రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో టీజర్ రిలీజ్ మినహా ఇప్పటివరకు ఎలాంటి ప్రమోషనల్ యాక్టివిటీస్ లేకపోవడంతో.. విడుదల అనుకున్న సమయానికి ఉంటుందా..? అనే దానిపై డైలమా నెలకొన్నది. ఈ చిత్రం విడుదల వాయిదా పడుతుందంటూ తాజాగా ఓ వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. అయితే ప్రస్తుతానికి ఇది కేవలం గాసిప్‌గా మాత్రమే ఇండస్ట్రీ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. దీనిపై అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. మరి మేకర్స్ రాబోయే రోజుల్లో ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి నేరస్థురాలిగా మారిన ఓ బాధితురాలు ప్రతీకారాన్ని ఎలా తీర్చుకుందనే నేపథ్యంలో ఘాటి ఉండనుందని నెట్టింట జోరుగా టాక్ నడుస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదల చేసిన జనాలంతా కొండ ప్రాంతం మధ్యలోని దారి వెంట మూటలు మోసుకొని వెళ్తున్న లుక్‌తోపాటు గ్లింప్స్ సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఘాటి చిత్రాన్ని యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఈ మూవీ అమెజాన్ ప్రైమ్ వీడియోలో పోస్ట్ థియాట్రికల్ రిలీజ్ కానుంది.



# భారీ ధరకు అమ్ముడుపోయిన నాని ‘హిట్ 3’ ఓటీటీ రైట్స్

అగ్ర కథానాయకుడు నాని సినిమా సినిమాకి తన మార్కెట్‌ను పెంచుకుంటూ పోతున్నాడు. హాయ్ నాన్న, సరిపోదా శనివారం సినిమాలతో హిట్లు అందుకున్న నాని రీసెంట్‌గా కోర్ట్ సినిమాతో మరో హిట్‌ని ఖాతాలో వేసుకున్నాడు. అయితే ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం హిట్ 3. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రమిది. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 01న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ఓటీటీ రైట్స్‌కి సంబంధించి ప్రస్తుతం ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమా ఓటీటీ హక్కులను నెట్‌ఫ్లిక్స్ ఏకంగా రూ.54 కోట్లకు దక్కించుకున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు వైరల్‌గా మారాయి. సినిమా సినిమాకు నాని డిమాండ్ పెరుగుతుండడంతో ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రీసెంట్‌గా కోర్ట్ హిట్టవ్వడం, ఇప్పుడు ఓటీటీ డీల్ చూస్తుంటే నాని పట్టిందల్లా బంగారమవుతుందని టాక్ వినిపిస్తుంది. ఇక హిట్ 3 విషయానికి వస్తే.. క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌తో రానున్న ఈ సినిమాలో నాని అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613